క్లుప్తంగా

మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం



భీమ్‌గల్: రాబోయే ఎన్నికల్లో మంత్రి ప్రశాంత్ రెడ్డికి అండగా ఉంటామని బడా భీమ్‌గల్‌లోని మున్నూరుకాపు రాగుల సంఘ సభ్యులు తీర్మానం చేశారు. గ్రామంలో ఆదివారం సంఘ సభ్యులు సమావేశం నిర్వహించి, బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి ప్రశాంత్‌కి పూర్తి మద్దతుగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి నాయకత్వంలో బాల్కొండ నియోజకవర్గం ప్రగతి పథంలో దూసుకుపోతుందని సంఘ సభ్యులు వెల్లడించారు. అనంతరం తీర్మాన కాపీని బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాగుల మోహన్‌కు అందజేశారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు



బోధన్: పట్టణంలోని నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం 30వ రోజు కొనసాగాయి. ఈసందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. ఫ్యాక్టరీ లేఆఫ్ కాలం నుంచి రావాల్సిన బకాయి వేతనాలు చెల్లించి ఆదుకోవాలని, చనిపోయిన కార్మిక కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు బాసన రుషీ, అన్వర్ మియా తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలో ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో అఖిల భారత యాదవ మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ.. ఆర్మూర్‌లోని క్షత్రియ ఫంక్షన్ హాల్ మంగళవారం యాదవ సంఘం మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి జిల్లాలోని సంఘ ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. జిల్లా కన్వీనర్ బాబారావు యాదవ్, ఆర్మూర్ కన్వీనర్ జక్కుల రాజమల్లు, మండల అధ్యక్షుడు కిషన్, సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ వేడుకలు



మాక్లూర్: మండలంలోని అమ్రాద్‌తండాలో ఆదివారం గిరిజన ప్రజలు తీజ్‌పండుగను ఘనంగా జరుపుకొన్నారు. బీజేపీ ఆర్మూర్ నియోజకవర్గ నాయకుడు పైడి రాకేష్‌రెడ్డి వేడుకలకు హాజరై, గిరిజనులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జగదాంబ ఆలయంలో గిరిజనులతో కలిసి పూజలు చేశారు. అనంతరం యువతులు గోదుమ బుట్టలను ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువెళ్లి పూజలు నిర్వహించారు. అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు.

ఆర్మూర్‌లో వర్షం



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలో శనివారం రాత్రి నుంచి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం ఏకధాటిగా కురిసింది. దీంతో పట్టణ ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పట్టణంలోని పలు వార్డుల్లో అంతర్గత రోడ్లు చిత్తడిగా మారాయి. బస్టాండ్ సమీపంలో రోడ్డుపై వరద నీరు చేరడంతో ప్రయాణికులు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



ధర్పల్లి: మండలంలోని గోవింద్‌పల్లిలో ఆదివారం వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి పార్టీ కండువాను కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజ్, డీసీసీ అధికార ప్రతినిధి నర్సయ్య, నాయకులు నరేష్, గంగారాం, బుచ్చన్న, సుభాష్ రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డు బాగయ్యేదెప్పుడో?

- అధ్వానంగా పడకల్–జక్రాన్‌పల్లి బైపాస్ రహదారి
- రోడ్డు మధ్యలో తెగిపోయిన కల్వర్టు
- రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు



బైపాస్ రోడ్డుపై కొట్టుకుపోయిన కల్వర్టు

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ – జక్రాన్‌పల్లి బైపాస్ రోడ్డు అధ్వానంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డంతా బురదమయంగా మారింది. రోడ్డు మధ్యలో ఉన్న కల్వర్టు ధ్వంసమై వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఈ రోడ్డు వెంట ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పడకల్, కేశ్‌పల్లి గ్రామస్తులు ఈ రోడ్డు వెంటే ఎక్కువగా జక్రాన్‌పల్లికి వెళుతుంటారు. ఈ రెండు గ్రామాల ప్రజలకు జాతీయ రహదారి నుంచి కాకుండా బైపాస్ గుండా వెళితే మూడు కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. అయితే ఈ రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిలవడంతో ప్రయాణం నరకప్రాయంగా మారుతోంది. అంతేకాక ఈ రోడ్డు వెంట వెళ్లే ద్విచక్ర వాహనదారులు గుంతలలో దిగబడిపోతున్నారు. ఇప్పటికైనా మండల ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి బైపాస్ రోడ్డును బాగు చేయాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

వంతెన నిర్మించాలి



దూరం తగ్గుతుందనే ఉద్దేశంతో బైపాస్ రోడ్డు వెంట ప్రయాణిస్తున్నాం. కానీ రోడ్డుపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కల్వర్టు తెగిపోయింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. కల్వర్టు స్థానంలో లోలెవల్ వంతెన నిర్మాణం చేపట్టాలి.

–లోక పురుషోత్తం, పడకల్

అధికారులు స్పందించాలి

పడకల్ నుంచి జక్రాన్‌పల్లి మండలానికి వెళ్లడానికి ఇదే సరైన మార్గం. కానీ ఈ బైపాస్ రోడ్డును బాగు చేయాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని రోడ్డును బాగు చేయాలి.

–బోండ్ల అరుణ్, పడకల్



కోతకు గురై కొట్టుకుపోయిన రోడ్డు



రోడ్డుపై నిలిచిన నీరు

అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

- అదనపు కలెక్టర్లు యాదిరెడ్డి, చిత్రామిశ్రా
- పలు మండలాల్లో పోలింగ్‌బూత్‌ల పరిశీలన



చందూర్‌లో ఓటరు నమోదును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ యాదిరెడ్డి, ఆర్డీవో రాజాగౌడ్

రుద్రూర్/వర్ని: అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకునేలా చూడాలని అదనపు కలెక్టర్ యాదిరెడ్డి సూచించారు. రుద్రూర్, వర్ని, మోస్రా, చందూర్ మండలాల్లో ఆదివారం ఆయన పలు పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఎంతమంది పేర్లు నమోదు చేసుకున్నారని సిబ్బందిని ప్రశ్నించారు. సేకరించిన దరఖాస్తులను పరిశీలించారు. ఓటరు జాబితాలో పేర్లు తొలగించే విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓటర్ లిస్టులో చనిపోయిన వ్యక్తుల పేర్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగించాలన్నారు. బోధన్ ఆర్డీవో రాజాగౌడ్, తహసీల్దార్లు. వెంకటేశం, కరణం శ్రీకాంత్ రావు, బీఎల్‌వోలు ఉన్నారు.

కోటగిరిలో...

కోటగిరిలో పోలింగ్ బూత్‌లను ఆదివారం బాన్సువాడ ఆర్డీవో భుజంగ్‌రావ్ పరిశీలించారు. ఓటరు నమోదు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. వివిద కారణాల వల్ల ఎక్కడైన పోలింగ్ కేంద్రాలు మారినట్టయితే ఓటర్లకు తెలియజేయాలన్నారు. కోటగిరి తహసీల్దార్ ప్రభాకర్, సిబ్బంది ఉన్నారు.

మెండోరా మండలంలో

బాల్కొండ: మెండోరా మండలంలోని చాకీర్యాల్, పోచంపాడ్ గ్రామాల్లో ఓటరు నమోదు కేంద్రాలను అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరునమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు ప్రత్యేక శిబిరాలను వినియోగించుకోవాలన్నారు. తహసీల్దార్ సంతోష్, ఆర్ఐ సాయాగౌడ్, తదితరులు ఉన్నారు.

వేల్పూర్ మండలంలో..

వేల్పూర్: మండలంలోని పడగల్, లక్కోర గ్రామాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని తహసీల్దార్ నాగార్జున పరిశీలించారు. దరఖాస్తుల గురించి బూత్‌లెవల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదులో ఎటువంటి పొరపాట్లు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బీఎల్‌వోలకు సూచించారు. ఆర్ఐ వేణు తదితరులు ఉన్నారు.







చాకీర్యాల్‌లో పోలింగ్‌బూత్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా.. పడగల్‌లో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగార్జున.. రుద్రూర్‌లో..

శిథిలావస్థకు చేరిన కల్వర్టు

జక్రాన్‌పల్లి: మండలంలోని మనోహరాబాద్ గ్రామ శివారులోని కల్వర్టు శిథిలావస్థకు చేరింది. అయినా నూతన కల్వర్టు నిర్మాణం చేపట్టకుండానే అధికారులు డబుల్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. దీంతో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు వస్తోంది. ఈ కల్వర్టు నుంచి తక్కువ నీరు బయటకు వెళుతుండడంతో చుట్టుపక్కల పంటపొలాలు నీట మునుగుతున్నాయి. డబుల్ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా ప్రస్తుతం కాంక్రీట్ పనులు పూర్తి చేసుకుని తారు రోడ్డు వేయడానికి సిద్దంగా ఉంది. కల్వర్టుల నిర్మాణంపై రైతులు అధికారులను ప్రశ్నించగా సీసీ కల్వర్టు మంజూరైందని, కానీ పనులు ప్రారంభానికి సమయం పడుతుందని చెబుతున్నారన్నారు. తారు రోడ్డు పూర్తయిన తరువాత కల్వర్టు నిర్మాణం చేపట్టినట్లయితే నిధులు వృథా అవడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణం చేపట్టాలని వాహనదారులు, రైతులు కోరుతున్నారు.



మనోహరాబాద్ శివారులో శిథిలావస్థకు చేరిన కల్వర్టు

12న మెగా జాబ్ మేళా

వేల్పూర్: మండలంలోని లక్కోరలో గల ఏఎన్‌జీ ఫంక్షన్ హాలులో ఈనెల 12న బాల్కొండ నియోజకవర్గ యువతీయువకుల కోసం మంత్రి ప్రశాంత్‌రెడ్డి చొరవతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్ ఒక ప్రకటన లో తెలిపారు. జాబ్ మేళాలో 70కి పైగా కంపెనీలు పాల్గొని 4వేలకు పైగా ఉద్యోగులను భర్తీ చేసుకుంటాయని వెల్లడించారు. ఐటీ, ఐటీఈఎస్, మేనేజ్‌మెంట్, బ్యాంకింగ్, ఫార్మా, మార్కెటింగ్, మాన్యూఫాక్చరింగ్, ఇతర రంగాలలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంసీఏ, ఎంబీఏ, బీటెక్, ఎంటెక్ చదివిన యువతీ, యువకులు జాబ్‌మేళా లో ఉచితంగా పాల్గొనవచ్చన్నారు. వివరాలకు 91001 20691ను సంప్రదించాలని తెలిపారు.

కాంగ్రెస్ విజయం కోసం కృషి చేయాలి

బోధన్: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని, పార్టీ మేనిఫెస్టో అంశాలను, బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో తీసుకెళ్లాలని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ పేర్కొన్నారు. సాలూర మండల కేంద్రంలో ఆదివారం ఆయన కాంగ్రెస్ మండల నూతన కమిటీ ఎన్నిక కోసం సమావేశం నిర్వహించారు. అనంతరం సాలూర మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ అధ్యక్షుడిగా మందర్న గ్రామానికి చెందిన హున్సా సహకార సంఘం చైర్మన్ మందర్న రవి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాలూర గ్రామానికి చెందిన టింకల్ హన్మంత్‌రావుపటేల్ (బీహారి)ని ఎన్నుకున్నారు. బోధన్ మండల నూతన అధ్యక్షుడిగా పెంటాకుర్దు క్యాంప్‌కు చెందిన మాజీ సర్పంచ్ నాగేశ్వర్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నిజామాబాద్‌లో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి వారికి నియామకపత్రాలను అందించారు. పార్టీ నాయకులు అల్లె రమేష్, దొడ్ల రవీందర్ రెడ్డి, చిద్రపు అశోక్, ఇల్తెపు రమేష్, తగ్గెల్లి దేవ్‌రావు, బుద్దె లక్ష్మణ్, రావుల లక్ష్మణ్, చిద్రపు రాములు, మాజీ ఎంపీటీసీ పల్లె గంగారాం పాల్గొన్నారు.



సాలూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవికి నియామక పత్రం అందిస్తున్న సుదర్శన్‌రెడ్డి

రుణమాఫీపై రైతులకు స్పష్టత ఇవ్వాలి



రెంజల్(బోధన్): రుణమాఫీపై రాష్ట్ర ప్రభుత్వం రైతులకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి సూచించారు. మండలంలోని బాగేపల్లి, కూనేపల్లి, రెంజల్, సాటాపూర్ గ్రామాల్లో ఆదివారం ఆయన పర్యటించి, రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం రూ. లక్ష వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించినా, క్షేత్రస్థాయిలో రైతులు అయోమయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు బ్యాంకులకు, సొసైటీలకు నిర్దిష్టమైన ఆదేశాలను అందించలేదన్నారు. రుణమాఫీ లభించిన రైతుల ఖాతాలకు ఎప్పుడు తిరిగి మాఫీ డబ్బులను చెల్లిస్తారని ప్రశ్నించారు. డబుల్ బెడ్‌రూంలు అందక సామాన్యులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. నాయకులు మొబిన్‌ఖాన్, రాములు, ఎంఎల్ రాజు, జావీదొద్దిన్, గంగాకిషన్, గయాస్, శ్రీనివాస్, నితిన్, సాయిబాబగౌడ్, ఇందిరారెడ్డి, క్రిష్ణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

తెయూలో ఈసీ తీర్మానాలు అమలుచేయాలి



మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి తన వైఖరి మార్చుకోవాలని, ఇన్‌చార్జి వీసీ వాకటి కరుణ ఈసీ తీర్మానాలు అమలు చేయాలని ఏబీవీపీ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు సాయికృష్ణ డిమాండ్ చేశారు. డిచ్‌పల్లిలోని తెలంగాణ యూనివర్సిటీలోగల ఓల్డ్ బాయ్స్ హాస్టల్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజిస్ట్రార్ తన అనుకున్న ఉద్యోగులను ప్రమోషన్ల పేరిట నియమిస్తూ ఈసీ తీర్మానాలను తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. వీసీ రవీందర్‌గుప్తా అవినీతి వివరాల్లో పాలుపంచుకున్న వ్యక్తులను యూనివర్సిటీ నుంచి తొలగించేలా తీర్మానాలు చేస్తే వాటిని పక్కనపెట్టి మళ్లీ వారికే మద్దతుగా నిలవడం సిగ్గుచేటన్నారు. రిజిస్ట్రార్ తన వైఖరి మార్చుకోవాలని, లేకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. నాయకులు ప్రమోద్, సింహాద్రి, ప్రసాద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రైల్వేగేట్‌ను వెంటనే తెరవాలి



ధర్నాలో మాట్లాడుతున్న నాయకులు

సుభాష్‌నగర్: నగరంలోని గంజ్ ఏరియా వద్దనున్న రైల్వేగేట్‌ను వెంటనే తెరవాలని ఆర్యక్షత్రియ సంఘం జిల్లా నాయకుడు దిలీప్ పవార్, సర్వసమాజ్‌కో కన్వీనర్ ఆదె ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఈమేరకు రైల్వేగేట్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు ఆదివారం వారు మద్దతు తెలిపారు. గంజ్ ఏరియాను దెబ్బతీసే కుట్రలో భాగంగానే రైల్వేగేట్ మూసివేశారని ఆరోపించారు. రైల్వేగేట్‌ను తెరవకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని గేట్‌ను తెరిపించాలని కోరారు. నాయకులు కోనేరు సాయికుమార్, బస్వాపురం అశోక్, నజీర్ ఖాన్, బాబు, అనిల్, మాజీద్ పాల్గొన్నారు.

అగ్ర కులాల ఆధిపత్యం సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న సుమన్

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్రంలో 7శాతం లేని అగ్రకులాలు ఆధిపత్యం చేలాయించడం సరికాదని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుమన్ మహరాజ్ అన్నారు. నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో ఆదివారం వివిధ పార్టీల నాయకులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో వెలమ, కమ్మ, రెడ్డిల పాలన తొలగిపోవాలన్నారు.7శాతం ఉన్న అగ్రకులాలు 7 రాజకీయ పార్టీలకు నాయకత్వం వహిస్తున్నారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు 93శాతం ఉన్నారని, వీరే రాష్ట్రంలో పాలన చేపట్టాలన్నారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు రాజేశ్వర్, ఆంజనేయులు, ఆనంద్, శంకర్, ప్రసాద్, మహిపాల్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో ఉర్సు ప్రారంభం



బోధన్‌లో ఉత్సవాలను ప్రారంభిస్తున్న నిర్వాహకులు



దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని జలాల్ బుకారి దర్గా ఉర్సును శనివారం రాత్రి ఘనంగా ప్రారంభించారు. ఉత్సవాలను మున్సిపల్ వైస్ చైర్మన్ సోహేల్, నిర్వాహకులు ప్రారంభించారు. ఈసందర్భంగా చాదర్‌ను దర్గాపై కప్పి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆదివారం దర్గాలో దీపారాధన నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా జాతర సైతం కొనసాగుతోంది. ఆదివారం రాత్రి ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ దర్గాను సందర్శించారు. ఎమ్మెల్యే చాదర్‌ను దర్గాపై కప్పి మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే నిర్వాహకులకు సూచించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,150	వెండి (కిలో)	78,500
22 క్యారెట్స్	56,340	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	25	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	15	30	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	16	30
బీర్నిసుకాయ	30	50	గోబిగడ్డ	10	20
కాకరకాయ	20	40	గోబిపువ్వు	30	50
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	30	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	30	50
పుదీనా	50	70	చిక్కుడుకాయ	35	50
క్యాప్సికం	30	50			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఖుషి(తెలుగు)- 10.05,1.15,4.25 7.40,10.45
స్క్రీన్-2	బెదురులంక (తెలుగు) - 10.40 ది ఈక్వలైజర్-3(ఇంగ్లీష్)- 4.30 బాయ్స్ హాస్టల్(తెలుగు)- 7.30 జైలర్(తెలుగు)-10.30
స్క్రీన్-3	జైలర్(తెలుగు)-1.20,7.30 బెదురులంక-2012(తెలుగు)- 4.35, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఖుషి(తెలుగు)- 12.00,3.25,6.50, 10.15
స్క్రీన్-2	గదర్-2(హిందీ)- 11.00,2.30 ఖుషి(తెలుగు)- 6.05,9.30
స్క్రీన్-3	జైలర్ (తెలుగు) - 10.35, 7.00 ది ఈక్వలైజర్-3(ఇంగ్లీష్)- 2.00 ది టీనేజ్‌మాట్-2డీ(ఇంగ్లీష్)-4.35 బెదురులంక-2012(తెలుగు)- 10.25
స్క్రీన్-4	బాయ్స్ హాస్టల్(తెలుగు)- 1.30 ఆర్(తెలుగు)-4.35 డ్రీమ్ గర్ల్-2 (హిందీ) - 7.30 గదర్-2 (హిందీ) - 10.30
దేవి	ఖుషి
నటరాజ్	బెదురులంక (తెలుగు)
లలితామహల్	గుడంబా శంకర్(తెలుగు)
విజయ్	జైలర్(తెలుగు)